క్లుప్తంగా

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం



విరాళాన్ని అందజేస్తున్న దాతలు

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయంలో అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి విశాఖపట్నానికి చెందిన సుంకరి రాహుల్, గంగా కిశోర్‌గుప్తా, సాయితేజ్‌ల బృందం రూ.లక్ష విరాళాన్ని ఆలయ అధికారులకు సోమవారం అందజేశారు. సుంకరి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం నిత్యాన్నదానానికి విరాళం అందజేసినట్లు దాతలు తెలిపారు. ఈ మొత్తాన్ని ఆలయ సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులకు అందించారు. ఆలయ అర్చకులు ఇప్పిలి సాందీప్‌శర్మ, ఇప్పిలి షణ్ముఖశర్మ తదితరులు పాల్గొన్నారు.

జలజీవన్ పనులు పరిశీలన

జి.సిగడాం: మండలంలోని పెంట గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా చేపడుతున్న పనులను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ బగాది భాగ్యలక్ష్మి సోమవారం పరిశీలించారు. ఇంటింటి కుళాయిలు ఏర్పాటు చేయడం ద్వారా మంచి నీటి సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం అవుతోందన్నారు. పైపులైన్ ఏర్పాటు పనులు జోరుగా జరుగుతున్నాయన్నారు. పనులకు స్థానికులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పున్నాన సోనియా, వైఎస్సార్ సీపీ నాయకుడు అక్కలనాయుడు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ తరిణి వాసుదేవరావు ఉన్నారు.

త్వరితగతిన ఉపాధి పనులు పూర్తి

ఎచ్చెర్ల: ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీడీ కె.లోకేష్ అన్నారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో ఆరు మండలాలకు చెందిన సిబ్బందితో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రణాళికల ప్రకారం పనులను చేపట్టాలన్నారు. మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. చేసిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలల ఆవరణలో చేపడుతున్న ప్లాంటేషన్ పనులపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో ఏపీవోలు, ఈసీఎస్‌లు, టీఏఎస్, సీవోఎస్‌లు పాల్గొన్నారు.

నేటినుంచి 'హ్యాపీనెస్'

శ్రీకాకుళం కల్చరల్: ఈనెల 26 నుంచి అక్టోబరు 1 వరకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో హ్యాపీనెస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధ్యానం, శ్వాసపై శిక్షణ శిబిరం ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో జరుగుతుందన్నారు. 18 ఏళ్లు నిండినవారు ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు హాజరుకావాలన్నారు. ఆసక్తి ఉన్నవారు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పూర్తివివరాల కోసం 9505677388 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

అరసవల్లి: శ్రీకాకుళం–ఆమదాలవలస ప్రధాన రహదారి విస్తరణ పనుల కారణంగా రాగోలు పరిసర ప్రాంతాలకు ఈ నెల 27వ తేదీ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈఈ ఎస్.బయ్యన్నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాగోలు, రావిపాడు, గూడెం, లంకాం, జెమ్స్ ఆస్పత్రి ఏరియా, కొత్తరోడ్డు, గోపినగర్, తోటాడ, అక్కివరం, బావాజీపేట తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

ఔదార్యం..



వృద్ధుడిని తీసుకెళ్తున్న రెడ్‌క్రాస్ కార్యకర్త

శ్రీకాకుళం కల్చరల్: జెడ్పీ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందనకు వచ్చిన నడవలేని, నిరాశ్రయుల కోసం వీల్‌చైర్‌ను రెడ్‌క్రాస్ సమకూర్చింది. ఈ సందర్భంగా చైర్మన్ జగన్మోహనరావు మాట్లాడుతూ స్పందనలో వినతులు ఇచ్చేందుకు వచ్చే దివ్యాంగులు, వృద్ధులకు వీల్‌చైర్‌లు అందిస్తున్నామన్నారు.

ఆర్చరీ పోటీలతో ఏకాగ్రత



ఎంపికల ప్రక్రియను ప్రారంభిస్తున్న ఎం.వి.పద్మావతి

అరసవల్లి: ఆర్చరీ వంటి క్రీడలతో విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుందని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి అన్నారు. అరసవల్లిలో ఆదిత్య ఆర్చరీ అకాడమీలో ఎంపికల ప్రక్రియను సోమవారం ప్రారంభించారు. అనంతరం అకాడమీ డైరెక్టర్ సి.హెచ్.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎంపికలు ప్రారంభమయ్యాయి. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల నుంచి పలువురు విద్యార్థులు హాజరై అండర్ 14, అండర్ 17 విభాగాల్లో ఎంపికలకు పోటీపడ్డారు. ఏఎస్పీ విఠలేశ్వరరావు, కిష్టప్పేట సర్పంచ్ గొండు శంకర్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధ్యక్షుడు బి.వి.రమణ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక శోభ



లక్ష్మీగణపతికి కిస్‌మిస్‌తో నివేదన



కాపువీధిలో ఆకట్టుకున్న దీపారాధన



విజయగణపతికి హోమం



ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో గణపతి ఊరేగింపు



లడ్డూను అందిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఓబులేసు




లావేరు: గరికతో పూజలు అందుకున్న లంబోదరుడు



చిన్నారుల కోలాటం



బలగ హోమియా కాలనీలో వినాయకునికి పూజలు



గణనాథుని ఊరేగింపు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని మొండేటివీధిలో గల లక్ష్మీగణపతి ఆలయంలో వినాయ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం కిస్‌మిస్‌తో అర్చనలు చేశారు. ఆలయ కమిటీ, షిర్డీసాయి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. పాలకొండ రోడ్డులో ఉన్న విజయగణపతి ఆలయంలో గణపతికి మూలమంత్ర హోమం నిర్వహించారు. ఆలయ అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్‌కుమార్‌శర్మల ఆధ్వర్యంలో అష్టద్రవ్యాలతో హోమం చేపట్టారు. పెద్రోమాక్సు వీధిలో గణనాథుని అనుపు ఉత్సవం జరిగింది. చిన్నారుల కోలాటం ఆకట్టుకుంది.

గణపతి దీపారాధన

అరసవల్లి కాపువీధిలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శివలింగాకారంలో దీపాలను ఏర్పాటు చేశారు. నగరపాలక సిబ్బంది ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సహస్ర దీపారాధనలు చేపట్టారు. లడ్డూ వేలాం పాట నిర్వహించారు. లడ్డూను నటుకుల విజయకుమార్ దక్కించుకున్నారు. మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మహారుద్రాభిషేకాలు

శ్రీకాకుళం కల్చరల్: వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నగరంలోని పలు చోట్ల మహారుద్రాభిషేకాలు సోమవారం నిర్వహించారు. మంగువారితోట సంపత్ వినాయక దేవాలయంలో 108 మంది మహిళలతో సాముహిక రుద్రాభిషేకాలు చేపట్టారు. మంగువారితోటలోని హనుమాన్ కూడలి వద్ద ప్రసన్న ఆంజనేయస్వామి భక్త బృందం ఆధ్వర్యంలో మహారుద్రాభిషేకాన్ని లాడి చంద్రశేఖర్ దంపతులు నిర్వహించారు.

ఉత్సాహంగా గణపతి విగ్రహం ఊరేగింపు

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట గ్రామంలో వారం రోజులు పూజలందుకు గణపతి విగ్రహాన్ని సోమవారం సాయంత్రం నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా యువకులు ఊరేగింపులో డ్యాన్స్‌లు చేస్తూ సందడి చేశారు.

గణపతికి గరికతో పూజలు

లావేరు: గణపతి నవరాత్రులు మండలంలోని పలు గ్రామాల్లో ఉత్సాహంగా జరుగుతున్నాయి. మండల కేంద్రం లావేరు గ్రామంలోని రామాలయంలో నెలకొల్పిన వినాయకుడుకి భక్తులు సోమవారం గరికతో పూజలు చేశారు. కేశవరాయునిపురం గ్రామంలో కమిటీ సభ్యులు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.



సంపత్ వినాయక ఆలయం వద్ద మహారుద్రాభిషేకం

గడప గడపకు విజయోత్సవ బుక్‌లెట్ ఆవిష్కరణ



బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌కు సీఎం జగన్ అభినందన

రణస్థలం: ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ నేతృత్వంలో నియోజకవర్గంలో 'గడడ గడపకు మన ప్రభుత్వం'దిగ్విజయంగా పూర్తయింది. ఈ నేపథ్యంలో విజయోత్సవ బుక్‌లెట్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమరావతి అసెంబ్లీ ప్రాంగణంలో మంగళవారం ఆవిష్కరించారు. సీఎం జగన్‌ను ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని వంద గ్రామ సచివాలయాల పరిధిలో 93,047 ఇళ్లను 248 రోజుల్లో సందర్శించి కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగిందని సీఎంకు కిరణ్‌కుమార్ వివరించారు. ప్రతి ఇంటా ఆనందం కనిపించిందని తెలియజేశారు. కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసినందుకు సీఎం జగన్ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. సీఎంను కలిసిన వారిలో జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్,ఎమ్మెల్సీ పాలవలసవిక్రాంత్ ఉన్నారు.

నేడు హుండీల ఆదాయం లెక్కింపు

శ్రీకాకుళం కల్చరల్: ఈ నెల 26న నగరంలోని పాత బ్రిడ్జి రోడ్డులో గల దుర్గాదేవి ఆలయం హుండీల కానుకులు లెక్కించనున్నారు. ఈ మేరకు ఈఓ శ్యామలరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి కానుకల లెక్కింపు ఉంటుందన్నారు.

ఆయా పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

లావేరు: మండలంలోని పాతకుంకాం–1 అంగన్‌వాడీ కేంద్రంలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టు భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఐసీడీఎస్ ప్రాజెక్టు పీవో సీహెచ్ ఝాన్సీరాం అన్నారు. ఏడో తరగతి పాసై.. బీసీ–బీ సామాజిక వర్గానికి చెందిన వారు ఈ నెల 30వ తేదీలోగా రణస్థలంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలన్నారు.

ఘనంగా దీన్‌దయాల్ జయంతి

శ్రీకాకుళం న్యూకాలనీ: బీజేపీ శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ పూర్వ అధ్యక్షుడు పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. దీనదయాల్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అట్టాడ రవిబాబ్జి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సమాజ సేవ చేయాలి

శ్రీకాకుళం: ప్రతి ఒక్కరూ సమాజ సేవ చేయాలని గవర్నమెంట్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కళావతమ్మ అన్నారు. సోమవారం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని రిమ్స్ ఆవరణలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆవగాహన ర్యాలీ చేపట్టారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కె.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానం

- ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా



రక్తదాతలకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా

శ్రీకాకుళం అర్బన్: సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ 18వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీకాకుళంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్‌లో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ప్రారంభించి మాట్లాడారు. రక్తదానం చేయడం వల్ల ఒక దాత ముగ్గురు ప్రాణాలు కాపాడవచ్చు అని, సేవా పక్వాడ కార్యక్రమం ద్వారా అక్టోబర్ రెండు వరకు కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్‌రావు మాట్లాడుతూ మలేరియా, డెంగీ కేసులు పెరుగుతున్నాయని, అవసరమైన ప్లేట్‌లెట్లు అందించడానికి రక్తం కొరత ఉందన్నారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. సిటీ యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎల్.సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సేవా కార్యక్రమాలలో కూడా తమ బ్యాంక్ ముందుంటుందన్నారు. ఖాతాదారుల సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. రక్తదాతలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు ఎం.కల్యాణ్ చక్రవర్తి, పెంకి.చైతన్యకుమార్, కె.సత్యనారాయణ, బ్యాంక్ సహాయక మేనేజర్ అరుణ్‌కుమార్ నాయక్, పి.ఎస్.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మాసిస్టుల పాత్ర కీలకం



మాట్లాడుతున్న ధనుంజయరావు

ఎచ్చెర్ల క్యాంపస్: వైద్య రంగంలో ఫార్మాసిస్టుల పాత్ర కీలకమని శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రి ఫార్మాసిస్టు పొట్నూరు ధనుంజయరావు అన్నారు. చిలకపాలెంలోని శివానీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ప్రపంచ ఫార్మాసిస్టుల దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వైద్యరంగం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. వైద్యులు వ్యాధిని నిర్ధారిస్తే రోగికి అవసరమైన మందులు ఫార్మాసిస్టులు సూచిస్తారన్నారు. ఆస్పత్రులు, ఫార్మా, కెమికల్ పరిశ్రమల్లో అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని.. విద్యార్థులు అందుకుతగ్గ నైపుణ్యాలు సాధించాలన్నారు. ప్రయోగాలు, నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. హెటిరో ఫార్మా పరిశ్రమ హెచ్ఆర్ మేనేజర్ గొర్లె రాజు మాట్లాడుతూ.. ఫార్మాసిస్టులకు వైద్యులతో సమాన గుర్తింపు లభిస్తోందని చెప్పారు. ప్రస్తుత సాంకేతిక ప్రగతిని విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ సనపల శ్రీనివాసరావు, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజీకిరణ్, ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ యండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. పొన్నాడ–1 గ్రామ సచివాలయం పరిధిలో 'పల్లె పల్లెకు ఎంపీపీ'కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ సచివాలయం యూనిట్‌గా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్నామన్నారు. కేటాయించిన 50 ఇళ్ల పరిధిలో గ్రామ వలంటీర్లు పక్కాగా సర్వే నిర్వహించి ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందజేస్తున్నారని చెప్పారు. పొరపాటున తప్పిపోయిన అర్హులు ఉంటే గుర్తించి వారికి సైతం సంక్షేమాన్ని చేరువ చేయాలన్నారు. పొన్నాడ –1 సచివాలయం పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.5.20 కోట్లు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాయని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ నేతింటి యమున, నాయకులు మాడుగుల మురళీధర్‌బాబా, నేతింటి నీలం, బగ్గు రాజారావు, బొడ్డేపల్లి సుధాకర్, కొత్తకోట సూర్యారావు, బోర సాయిరాంరెడ్డి, పప్పల వెంకటరమణ, అల్లు తులసీరావు పాల్గొన్నారు.

జోరుగా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే



లావేరు: తాళ్లవలసలో సర్వే చేస్తున్న వైద్యసిబ్బంది

జి.సిగడాం: జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే జోరుగా సాగుతోంది. వాంద్రంగి, చీడిపేట గ్రామాల్లో సోమవారం వైద్యసిబ్బంది ఇంటింటికి వెళ్లి వైద్య పరీక్షలు చేసి రోగాలపై సర్వే చేశారు. ఈనెల 30వ తేదీ నుంచి గ్రామాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తామని జి.సిగడాం ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు పొన్నాడ హరితాశ్రీ, యశ్వంత్ తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సత్తైరాజు, భాస్కరరావు, ఎంఎల్ఎస్‌పీ సంధ్యారాణి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

లావేరు మండలంలో..

లావేరు: మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే జరిగింది. సచివాలయాల ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం, నెట్‌వర్కు ఆస్పత్రులపై అవగాహన కల్పించారు. వైద్య పరీక్షలు చేసి ఆరోగ్య సూత్రాలు సూచించారు.

జనం మెచ్చిన జగనన్న పాలన


- ప్రజాప్రతినిధులకు అధికారుల సత్కారం



ఎంపీపీ రజినిని సన్మానిస్తున్న అధికారులు

రణస్థలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో పారదర్శక పాలనను ప్రజలందరూ మెచ్చుకున్నారని రణస్థలం ఎంపీపీ పిన్నింటి రజని అన్నారు. మండల పరిషత్ సభ్యులు పాలన చేపట్టిన రెండేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు పిన్నింటి సాయికుమార్ అధ్వర్యంలో సోమవారం అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులను అధికారులు సత్కరించి అభినందించారు. అనంతరం ఎంపీపీ రజిని మాట్లాడుతూ.. సీఎం జగన్ హయాంలో సంక్షేమ పాలనతో పాటు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. టీడీపీ నాయకులు, కార్యకర్తల పార్టీ అయితే వైఎస్సార్‌సీపీ జనం మెచ్చిన పార్టీ అన్నారు. మండల పరిషత్ అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన తరువాత గ్రామాల్లో సీసీ రోడ్లు, కాలువ నిర్మాణం, సచివాలయ భవనాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రం, జగనన్న పాలవెల్లువ, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు శరవేగంగా జరిగాయని చెప్పారు. వీటితో పాటు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి పెద్ద ఎత్తున పేదల ఇంటికే కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు భూ సంబంధిత పత్రాలు జారీ చేశామన్నారు. ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతోందన్నారు. అనంతరం ఎంపీపీ పిన్నింటి రజిని, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఎంపీటీసీ సభ్యులను అధికారులు సత్కరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.దుర్గారావు, మండల తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్, ఎంపీడీవో ఆర్.వి.రమణ మూర్తి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు లంకలపల్లి ప్రసాద్, రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, మహంతి పెదరామినాయుడు, చినరామినాయుడు, గురాన మానస, కిల్లారి రమణ ఉన్నారు.

బాడీబిల్డింగ్ పోటీల్లో జె.ఆర్.పురం యువకుడు ప్రతిభ



షీల్డ్ అందుకుంటున్న షేక్ మదీనా

రణస్థలం: మిస్టర్ ఆంధ్ర క్లాసిక్ బాడీబిల్డింగ్ పోటీల్లో జె.ఆర్.పురం గ్రామానికి చెందిన యువకుడు షేక్ మదీనా ఐదో స్థానంలో నిలిచాడు. జిల్లా కేంద్రంలో అదివారం జరిగిన పోటీల్లో 65–70 కేజీల కేటగిరీలో ప్రతిభకనబర్చి షీల్డ్, ప్రశంసాపత్రం అందుకున్నాడు.